జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 12-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 122 పేజీలు: 8 వెల: రూ.7



# జగనన్న కాలనీళ్లు


- వరద ముంపులో గృహాలు
- ఆందోళనలో లబ్ధిదారులు
- గత పాలకుల నిర్లక్ష్యం
- చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు

**శ్రీకాకుళం, సెప్టెంబరు 11(వార్త):** ఇటీవల కురిసిన వర్షానికి జగనన్న కాలనీలు జలమయమయ్యాయి. కాలనీలు చెరువులను తలపిస్తోంది. కాలనీలోకి నీరు చేరడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని అధిక శాతం జగనన్న కాలనీలు లోతట్టు ప్రాంతాల్లో, కొండల ప్రాంతాల్లోనే ఏర్పాటు చేశారు. కొండల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకురాలేదు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లు కట్టిన లబ్ధిదారులకు ముంపు బాధ తప్పడం లేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాయకులు, అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రస్తుతం గృహ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాకుళం మండలం పెద్దగనగళ్లవానిపేటలో జగనన్న కాలనీ పూర్తిగా వరద నీటితో నిండిపోయింది. కొద్దిపాటి వర్షం కురిసినా.. కాలనీలోకి నీరు చేరుతుండడంతో లబ్ధిదారుల అవస్థలు వర్ణణాతీతం. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు దిగువకు వెళ్లే అవకాశం లేకపోయింది. జిల్లాలోని చాలాచోట్ల జగన్న కాలనీల్లో ఇదే దుస్థితి ఉంది.

# వరద ముప్పును.. అడ్డుకుంటాం

- పెద్ద గనగళ్లపేటకు రక్షణ గోడ నిర్మిస్తాం
- బీచ్ అభివృద్ధికి కృషి చేస్తాం
- మత్స్యకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి నది పరివాహక కోత ప్రాంతాల పరిశీలన

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 11(వార్త):** పెద్ద గనగళ్లపేట బీచ్ అభివృద్ధికి కృషి చేస్తామని, మత్స్యకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం, ముంపునకు గురి కాకుండా రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. నాగావళి నదిలో వరద ఉధృతికి కోతకు గురవుతున్న పెద్ద గనగళ్లవానిపేట వద్ద సముద్ర తీర ప్రాంతాన్ని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. గ్రామస్తుల సమాచారం మేరకు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని బోటుపై వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నదీ ప్రవాహం తన దిశను మార్చుకోవడం వల్ల సముద్ర ప్రాంతం కోతకు గురవుతుందని చెప్పారు. దీనివల్ల గ్రామానికి కూడా వరద ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు. చాలావరకు సముద్రతీరం కోతకు గురైనట్టు గుర్తించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ ప్రాంతంలో రక్షణ కూడా నిర్మాణం చేపట్టి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపుతామని కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. ఈ ప్రాంతంలో పార్కులను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్ది పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామని హామీఇచ్చారు. అలాగే పెద్దగనగళ్లపేటలో సముద్ర తీరం కోతకు గురికాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై శాస్త్రీయ అధ్యయనం కోసం లేఖలు పంపడం జరిగిందన్నారు. మత్స్యకార గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు వారి వెంట మత్స్య శాఖ ఉప సంచాలకులు శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి నారాయణ రావు మండలం తహసీల్దార్, కూటమి నాయకులు, అధికారులు, మత్స్యకారులు, గ్రామస్తులుపాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

### ఎస్ఈ కృష్ణమూర్తిని కోరిన జడ్పీటీసీ



**హిరమండలం, సెప్టెంబరు 11(వార్త):** మండలంలో విద్యుత్ సరఫరా నిరంతరం అందించాలని, సమస్యలు పరిష్కరించాలని జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తిని కోరారు. బుధవారం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ పెద్దకోరాడ నుంచి నౌగూడ వరకు అలికాం-బత్తిలి ప్రధాన రహదారికి ఇరువైపులా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. హిరమండలం మేజర్‌పంచాయతీకు సంబంధించిన విద్యుత్ సిబ్బంది కొరత సమస్యను తీర్చాలన్నారు.



## విద్యార్థినులకు కంటి పరీక్షలు

**హిరమండలం, సెప్టెంబరు11(వార్త):** మండల కేంద్రంలోని కేజీబీవీలో 261 మంది విద్యార్థినులకు నేత్ర పరీక్షలు చేసినట్టు నేత్ర వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య తెలిపారు. బుధవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థినులకు నేత్ర పరీక్షలు నిర్వహించామని, అందులో 27మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామని, వారికి ఉచితంగా కళ్లద్దాలను ఇవ్వనున్నామన్నారు. అలాగే మరో 16 మందికి సాధారణ కంటి జబ్బులు ఉన్నట్టు గుర్తించి వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్.భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం పద్మ, సిబ్బంది ఉన్నారు.

## గోవిందుడు మృతి తీరని లోటు

**హిరమండలం, సెప్టెంబరు11 (వార్త):** శాంతి స్వభావుడు, మృదుస్వభావి గోవింద ఆకస్మిక మరణం తీరని లోటని తూర్పు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వైసీపి సీనియర్ నాయకుడు మామిడి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలో అవలంగి గ్రామానికి వెళ్లి గోవిందరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఒదిగిన నాయకుడు కరణం గోవిందని, గ్రామంలో ఎలాంటి సమస్యలైనా పరిష్కరించేందుకు తక్షణమే చొరవ చూపేవాడని అన్నారు. గోవిందరావు అకాల మరణం తీరని లోటన్నారు. ఈయనతో పాటు మాజీ జెడ్పీటీసి లోలుగు లక్ష్మణరావు, నాయకులు పొదిలాపు శ్రీరాములు, ఎర్రం నాయుడు, బూర్లె శ్రీను పాల్గొన్నారు.

## జీవో 85ని రద్దు చేయాలని వైద్యుల నిరసన

**హిరమండలం, సెప్టెంబరు11(వార్త):** ప్రభుత్వం అమలు చేసిన జీవో నెంబరు85ను రద్దు చేయాలని వైద్యాధికారులు సీహెచ్ సాయిగీత, ఫరూఖ్ హుస్సేన్, యశ్వంత్ కుమార్, సంతోష్‌లు కోరారు. బుధవారం మధ్యాహ్నభోజన విరామ సమయంలో హిరమండలం, చొర్లంగి పీహెచ్‌సిల ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12 వరకు వైద్య సేవల్లో అంతరాయం లేకుండా నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. అప్పటికీ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసు కోకుంటే ఈనెల 13న అత్యవసర సేవలు మినహాయించి, రిపోర్టింగ్‌లు, విసి, టిసి, అధికారిక కమ్యూనికేషన్స్ నిలిపివేస్తామన్నారు. 14న పిహెచ్‌సి సేవలు అత్యవసర వైద్యసేవలకు మాత్రమే పరిమితం చేయటం జరుగుతుందని, 15న ఛలో విజయవాడ, 16న నిరవధిక దీక్ష నిర్వహించటం జరుగుతుందన్నారు.





## సమస్యల్లేకుండా చూడాలి

**పలాస, సెప్టెంబర్ 11(వార్త):** గ్రామం లో సమస్యలు లేకుండా చూడాలని ఎంపిడివో ఎన్.రమేష్ నాయుడు పంచాయతీ అధికారులకు ఆదే శించారు. గంగువాద గ్రామంలో మురికి కాలువ సమస్యపై పలాస ఎమ్మెల్యే శిరీషా దృష్టికి గ్రామస్తులు తీసుకు వెళ్లడంతో ఆమె ఆదేశాల మేరకు బుధవారం మురికి కాలువలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో తగాదాలు పడవద్దని, సామరస్యంగా సమస్యలు పరిష్కారం దిశ చర్యలు తీసుకుంటామన్నారు. కాలువ నిర్మాణంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఆయన వెంట పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠ రావు, పంచాయతీ అధికారులు ఉన్నారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యం



**పలాస, సెప్టెంబర్ 11(వార్త):** గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడంద్వారా పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని కాశీబుగ్గ ఐసీడీఎస్ వీవో వై. లావణ్య అన్నారు. రెంటికోట గ్రామంలో పోషకాహార మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ఆకుకూరలు, పాలు, మాంసకృతులు ఎక్కువగా తీసుకోవాలన్నారు. తల్లిపాలు తాగడం వల్ల బిడ్డలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు జి.శాంతమ్మ, పాఠశాల చైర్మన్ సంతోష్, రెంటికోట పీహెచ్‌సీ వైద్యాధికారి సునీల్ కుమార్, సూపర్వైజర్ ఎస్.సరస్వతి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృ భాష మూలాలను మర్చిపోవద్దు

**పలాస, సెప్టెంబర్11(వార్త):** పుట్టుక తో నేర్చుకొనే మాతృ భాష మాధుర్యాన్ని ఆస్వాదిం చాలని, మూలాలను మర్చిపోవద్దని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు, తెలుగు భాషా భూషణ అవార్డు గ్రహీత, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు మూల తాతయ్య అన్నారు. బుధవారం స్థానిక శ్రీ విద్యా వాహిని డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పైల తిరుమల రావు, డైరెక్టర్లు సంధ్య, పైల మన్మధ రావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గత పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

### లాడ్జీల్లో విజిటర్ మానిటరింగ్ సిస్టం..

## పక్కాగా అమలు చేయండి

* సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి * డీఎస్పీ సీహెచ్ వివేకానంద




**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు11(వార్త):** అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణ, నేరాలు అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన విజిటర్ మానిటరింగ్ సిస్టం వెబ్ అప్లికేషన్‌లో లాడ్జిల్లో బస చేసిన వ్యక్తుల వ్యక్తిగత వివరాలను తప్పక నమోదు చేయాలని లాడ్జిల నిర్వాహకులు, యాజమాన్యాలకు శ్రీకాకుళం పట్టణ డీఎస్పీ సీహెచ్ వివేకానంద సూచించారు. బుధవారం శ్రీకాకుళం సబ్ డివిజనల్ కార్యాలయంలో శ్రీకాకుళం పట్టణంలో గల వివిధ లాడ్జిలు, హెూటల్ నిర్వాహకులు యాజమాన్యంతో ఆయన పలు అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లాడ్జిలో జిల్లా పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన విజిటర్ మానిటరింగ్ సిస్టం వెబ్ అప్లకేషను నిక్షిప్తం చేసుకొని బస చేసిన వ్యక్తులు వివరాలను గుర్తింపు కార్డు, ఆధార్ కార్డుతో పాటు పూర్తి వివరాలను పొందుపరిచి వారు వచ్చే సమయాన్ని వెళ్లే సమయాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. కొత్త వ్యక్తుల అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని కోరారు. జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు యాజమాన్యం సహకరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం ఉన్నవారికి ఆశ్రయం కల్పించరాదన్నారు. పాత నేరస్తులు, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. అటువంటి వారికి గదులు అద్దెకు ఇవ్వొద్దన్నారు. విజిటర్ రికార్డ్ నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. లాడ్జ్ ఆవరణలో ప్రధాన మార్గం, నలువైపులు, రోడ్డుకు 50 మీటర్ల దూరం కవరయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటి పనితీరును పరిశీలించాలని తెలిపారు. సమావేశంలో సీఐలు పైడిపు నాయడు, ఉమా మహేశ్వరరావు, ఎస్ఐ సందీప్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఐఐఐటీ విద్యార్థులు

### అభినందించిన డైరెక్టర్ వెంకట గోపాల ధనబాలాజీ

**ఎచ్చెర్ల సెప్టెంబర్11(వార్త):** రాష్ట్ర స్థాయిలో ఈ నెల 14,15 తేదీలలో భీమిలిలో జరగనున్న అండర్ 16, 18, అబౌ అండర్ 18 పోటీలకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఐఐఐటీ విద్యార్థులను డైరెక్టర్ ఆచార్య వెంకట గోపాల ధనబాలాజీ అభినందించారు. 24మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగాకు ఎంపికయ్యారన్నారు. వారంతా రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో సత్తా చాటాలని ఆకాంక్షిం చారు. భీమిలిలో జరిగిన యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో ఈ నెల 14, 15 తేదీలో రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి. కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ కోర్లమోహన్ కృష్ణ చౌదరి, యోగా విభాగపతి డాక్టర్ ఈశ్వరరావు,యోగా అధ్యాపకులు అర్చన, ధనంజయ రావు వెల్ఫేర్ డీన్ గేదెల రవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్రకృతి వైపరీత్యాల సమయంలో..

## బ్యాంకర్ల సహకారం అవసరం




**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 11(వార్త):** ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, సమాజ ఆర్థికాభివృద్ధి తోపాటు జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం ఎంతైనా అవసరం అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, బ్యాంకర్స్‌తో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలి వరదల వల్ల నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందని, వరదలను ప్రకృతి వైపరీత్యంగా ప్రకటించడం జరిగిందన్నారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. శ్రీకాకుళం జిల్లా మూడు ప్రకృతి వైపరీత్యాలకు గురైందని అందులో 2 తుఫాన్లు, వంశధార, నాగావళి నదులు పొంగినా ఎటువంటి నష్టం జరగలేదన్నారు. పాక్షికంగా రోడ్లు, భవనాలు కెనల్స్ దెబ్బతిన్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో సంభవించిన ప్రకృతి వైపరీత్యాల నష్టాలపై శాఖల వారిగా ఆరా తీశారు. ముందుగా జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పరిశ్రమల, డిఆర్డిఎ రెవెన్యూ శాఖల అధికారులు వివరించారు. జిల్లాలో 55 గృహాలు దెబ్బతిన్నట్లు నివేదికలు వచ్చాయని వాటిని పరిశీలించాల్సి ఉందన్నారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కౌలు రైతులకు లోన్లు మంజూరు విధానంపై ఒక వారం రోజులు పాటు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని కోరారు. ఎల్డిఎం ఎం.సూర్యకిరణ్ మాట్లాడుతూ వలస రైతులు సహాయార్థం వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకులను సంప్రదించాలని వారికి బ్యాంకర్లు శతశాతం సహాయ సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ఎం హసీబ్, యూనియన్ బ్యాంక్ ఆర్‌హెచ్ వెంకట్ తిలక్ మాట్లాడుతూ రైతులకు బ్యాంకుల ద్వారా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో నాబార్డ్ డీడీఎం రమేష్ కృష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి ఎం జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి ప్రసాద్, పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, పలు బ్యాంకుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వైద్యుడు శ్రీనివాస్ రక్తదానం

**పలాస సెప్టెంబర్ 11(వార్త):** పలాస ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న డోకులపాడు గ్రామానికి చెందిన తామాడ నారాయణమ్మకు రక్తం తక్కువగా ఉండడంతో బుధవారం డాక్టర్ సలహా మేరకు ఆ నలుగురు ట్రస్ట్‌ను సంప్రదించింది. వారికి ఆ నలుగురు ట్రస్ట్ గౌరవ సభ్యుడు, పలాస కిడ్నీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా పద్మజ, డా మోహన్ బాబు సహకారంతో అదే హాస్పిటల్లో ఆర్థో స్పెషలిస్ట్‌గా సేవలు అందిస్తున్న డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు రక్తం దానం చేశారు. ఆయనను రోగి కుటుంబ సభ్యులతో పాటు ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు అభినందించారు.



# ఉత్సాహంగా మండల స్కూల్ గేమ్స్

### *అండర్-14, 17 జట్ల ఎంపిక

**మందస, సెప్టెంబరు 11 (వార్త):**క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆరోగ్యానికి ఎంతో మంచిదని పలువురు వక్తలు అన్నారు. మందస మండలంలోని హరిపురంజిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ హరిపురం పాఠశాల వేదికగా మందస మండల స్కూల్ గేమ్స్ మండల స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ ఆటలు అండర్-17, అండర్-14 బాల, బాలికల జట్ల ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన పిల్లల్లో ఆరోగ్యం







పెంపొందిస్తుందని, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆటలకు సమయం కేటాయించకపోతే ఆసుపత్రికి సమయం కేటాయించాల్సి వస్తుందన్నారు. వివిధ పాఠశాల నుంచి వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచి ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో మండలానికి పేరు తీసుకురావాలన్నారు. మండల స్థాయి ఆటల పోటీల సెలక్షన్లకు హరిపురం పాఠశాల వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు లకినాన సాంబమూర్తి, పేరెంట్ కమిటీ చైర్మన్ కొంచాడ సురేష్ కుమార్, హరిపురం కళాశాల ఇన్చార్జి మార్పు చక్రధర్, పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులు నియోజకవర్గం ఆటల పోటీల్లో మందస మండలం తరపున పాల్గొంటారని నిర్వాహకులు చెప్పారు.

## విద్యార్థులు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలి

**వజ్రపుకొత్తూరు, సెప్టెంబర్ 11(వార్త):** మారుమూల గ్రామాల్లోఉన్న విద్యార్థిని, విద్యార్థులు క్రీడలు పట్ల శ్రద్ధ వహించాలని గోవిందపురం పిహెచ్ సి మాజీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కర్ని రమణ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్-14, అండర్-16 , అండర్-17 వజ్రపుకొత్తూరు మండల స్థాయి క్రీడలు పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరిగిన ఈ ఎంపికలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు బాలబాలికల జట్లను వేర్వేరుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు, రమణ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను తయారు చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులేస్తుందని, క్రీడల వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఆటలతో విద్యార్థుల జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు, వార్డ్ నెంబర్ గణేష్, మండల క్రీడా సెక్రెటరీ చంద్రశేఖర్, శివ, లోకేష్, ఉమామహేశ్వరరావు, సారథి, గోవింద, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తి అదృశ్యంపై

**పాతపట్నం, సెప్టెంబరు 11 (వార్త):** తెంబూరు గ్రామానికి చెందిన సందిపేట వెంకటరమణ(62) మంగళ వారం ఉదయం ఇంటి నుంచి బయ టకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మెళియాపుట్టిలోని సోదరి ఇంటికి వెళ్లి వస్తానని చెప్పా డని, అక్కడకు కూడా వెళ్లలేదని భార్య కృష్ణవేణి తెలిపింది.

## 20వేలు ఇవ్వాలి

**జలుమూరు, సెప్టెంబరు 11 (వార్త):**అన్నదాతకు పెట్టుబడి సాయం రూ.20,000 వెంటనే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంక్షేమ సంఘం ప్రతినిధి కొండయ్య గ్రామ సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 ఖరీఫ్, రబీ సీజన్లలో కరువు, తుఫాన్ల తో నష్టపోయిన పంటలకు బీమా పరి హారం ఇవ్వాలన్నారు. జిల్లాలలో సాగు నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## గుంతలు పూడ్చివేత

**నరసన్నపేట, సెప్టెంబరు 11 (వార్త):** ఉర్లాం పంచాయతీలో పలు రహదారులకు పడిన గుంతలను స్థానిక సర్పంచ్ పోలాకి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో పూడ్చివేత పనులు చేపట్టారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి డోకి సాయిరాం ఉన్నారు.

## కుమ్మవలస అమ్మవారికి పూజలు

**సారవకోట, సెప్టెంబరు 11 (వార్త):** కుమ్మవలస గ్రామంలో అమ్మవారిని ఏపీ తెలుగుదేశం పార్టీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ దర్శించుకుని పూజలు చేశారు. అలాగే వరసిద్ధి వినాయకచవితి మహోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో నాయకులు పిళ్ళా నందకిషోర్, తుంగనా రుద్రయ్య, తర్ర కృష్ణారావు, కొర్ను హేమంత్ బోనే జోగారావు, నేతింటి ఈశ్వర్ రావు, వెంపటాపు సింహాచలం, వర్జపర్తి సంతోష్, రామారావు, సోమేశ్, లక్ష్మణ పాల్గొన్నారు.



# బాధితుల సహాయార్థం నిధుల సేకరణ

**మెళియాపుట్టి, సెప్టెంబర్ 11 (వార్త):** విజయవాడ తదితర ప్రాంతాలు నీట మునిగి జలమయం కావడంతో ప్రజాజీవన వ్యవస్థ అతలాకుతలమైన విషయం తెలిసిందే. వారిని ఆదుకునే ప్రయత్నంలో మెళియపుట్టి మండల కేంద్రం లో గల నలంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఒక అడుగు ముందుకువేశారు. బుధవారం మెళియాపుట్టి మండల కేంద్రంలోని బాధితుల సహాయార్థం ఇంటింటికి వెళ్లి నగదును సేకరించారు. ఈ నగదును జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం (అప్స) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.జె.ఎస్ ప్రతాప్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రతాప్ తోపాటు ఉపాధ్యాయులు మురళిమోహన్ పాత్రో, ధర్మారావు, భాస్కరరావు, ఉపాధ్యాయినీలు శారద, నీలిమ, స్వాతి, నమిత, శివాని, యామిని, మౌనిక, శ్రావణి, ప్రీతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## శాంతించిన వంశధార

### * దిగువకు 13,319 క్యూసెక్కుల నీరు విడుదల
### * ఊపిరిపీల్చుకున్న అధికార యంత్రాంగం

**హిరమండలం, సెప్టెంబరు 11 (వార్త):** గత రెండు రోజుల కిందట వంశధార నదికి వచ్చిన వరదతో ఉధృతంగా ప్రవహించింది. ఒడిశా క్యాచ్‌మెంట్ ఏరియాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గొట్టాబ్యారేజి వద్ద వంశధార నదిలో నీరు తగ్గుముఖం పట్టింది. దీంతో బుధవారం గొట్టాబ్యారేజి 10 గేట్లను 40 సెంటీమీటర్ల ఎత్తులో ఎత్తి 13,319 క్యూసెక్కుల నీటిని గొట్టాబ్యారేజి దిగువకు సంబంధిత అధికారులు విడిచిపెడుతున్నారు. ఈ మేరకు గొట్టాబ్యారేజి కంట్రోల్ కార్యాలయ విభాగం డీఈ ఎం.రంగనాయకులు మాట్లాడుతూ నదిలోకి 14,250 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందన్నారు. గొట్టాబ్యారేజికి అనుసంధానమైన కుడి, ఎడమ ప్రధాన కాలువల ద్వారా విడుదల అవుతున్న సాగునీటిని నిలుపుదల చేసినట్టు ఆయన తెలిపారు. వరద తగ్గుముఖం పట్టడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

## బెల్లుపడ రోడ్డుపై రాకపోకలకు అంతరాయం



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 11(వార్త):** సురంగి రాజా గ్రౌండ్ వద్ద కోటేరు బంద రోడ్డుపై బుధవారం రాత్రి నుంచి రాకపోకలకి అంతరాయం ఏర్పడింది. కాలువపై పలకలు తొలగించి కవర్ స్లాబ్ నిర్మాణ పనులు జరుగుతుండడం తో ట్రాఫిక్ నిలిచిపోయింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్సుల రాకపోకలకి తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. వాహన దారులు ఇక్కట్లు పడ్డారు. ఆర్టీసీ బస్సులు ఒడిశా సుమండీ రోడ్ నుంచి 12 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ఇచ్ఛాపురం చేరుకుంటున్నాయి.

## నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 11 (వార్త):** నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జెసిఐ సభ్యులు అన్నారు. వార్షికోత్సవం లో భాగంగా మూడవ రోజు బుధవారం పురుషోత్తం మున్సిపల్ ఉన్నత పాఠశాల, బెల్లుపడ కస్తూరి బా పాఠశాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్ ఆవరణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లత, ప్రిన్సిపాల్ శిరీష, షణ్ముఖ రావు, పవన్ కుమార్, డిల్లేసు, మోహన వెంకటేష్, జయదేవ్ యాదవ్, వెచ్చా రాము, సాయి కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 11 (వార్త):** నగరంలోని బొంతా వీధి 31 డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాన్ని అంగన్వాడీ టీచర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 31వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ విభూతి సూరిబాబు పాల్గొని మాట్లా డారు. తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని చెప్పారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. అనంతరం గుడ్లు, పోషకాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శోభారాణి, సూపర్వైజర్ కల్యా ణి, డివిజన్ నాయకులు సకలాభక్తుల శ్రీనివాస రావు, ప్రధాన విజయరాం, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, జయకుమారీ, బాలింతలు, గర్భిణిలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు సిక్కోలు యువకుడు

**వజ్రపుకొత్తూరు, సెప్టెంబర్11(వార్త):** ధర్మపురం గ్రామానికి చెందిన రెల్ల గణేష్ గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొని 60 కేజీల విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. అనంతరం మెయిన్స్ ఫిజిక్స్ లో మూడువస్థానాన్ని సాధించారు. ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు ముంబైలో జరిగే జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు రేల గణేష్ అర్హత సాధించాడని కోచ్ నెయ్యల భాస్కరరావు తెలిపారు. ఈయనకు సపోర్టర్స్ గా ఎన్.జోగారావు, పైలా వేణుగోపాల్ రెడ్డి, సోమేశ్వరరావు, అరుణ్, గౌతమ్, ఉమా, వంశీ, నాని, విజయ్, శశి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## ముంపు పొలాల పరిశీలన

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 11 (వార్త):** ఇన్నిసుపేట, రత్తకన్న గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు ముంపునకు గురైన వరి పొలాలను కేవీకే, ఆమదాలవలస శాస్త్రవేతలు డా.హరికుమార్, డా.కిరణ్ కుమార్, జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు హెచ్ వెంకటరావుతో కూడిన పరిశీలనా బృందం పరిశీలించింది. బుధవారం సోంపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. జగన్మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారి టి.భార్గవి సందర్శించి రైతులకు సూచనలిచ్చారు. పొలంలోని అధిక నీరు తొలగించి పంట ఎదుగుదలకు 25 కేజీల యూరియా, 15 కేజీల పోటాష్ వేయాలని సూచించారు. తెగులు నివారణకు హెక్సాకోనజోల్ లీటరు నీటికి 2 ఎం ఎల్ చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.

## మహాధర్నాకు సంఘీభావం



**కొత్తూరు,సెప్టెంబరు 11(వార్త):**ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్ష చేయాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయిలో జరుగుతున్న మహాధర్నాకు సంఘీభావంగా కొత్తూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బుధవారం కొత్తూరు మండల ఎస్.సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారంతా నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. బొడ్డేపల్లి కృష్ణ, పడాల నాగభూషణం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ తీర్పు దళితుల ఐక్యతను దెబ్బ తీసేలా ఉందని, ఈ తీర్పు మనువాద పాలక వర్గాల కుట్రలో భాగమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మయ్య మాస్టర్, గుమ్మయ్య, వడమ శ్రీను, గుడిబండ సింహాచలం, బొడ్డేపల్లి రామకృష్ణ, గుడివాడ రామారావు, త్రినాదరావు, రాంబాబు, విశాఖ సురిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో తుప్పల తొలగింపు



**గార, సెప్టెంబర్11 (వార్త):** చిన్నపల్లి పేట గ్రామం నుంచి నగరాల పేట వరకు వెళ్లే రహదారిలో పిచ్చి మొక్కల కొమ్మలు పెరిగిపోవడంతో వాహన చోదకులు, పాదచారులు, విద్యార్థులు గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారు. దీంతో స్థానిక యువత బుధవారం శ్రమదానం చేసి ఆ తుప్పలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మన్మధరావు, వినోద్, లక్ష్మణరావు, పవన్ రమేష్ వర్మ పాల్గొన్నారు.

## గుంతలో కూరుకుపోయిన భారీ వాహనం

**బూర్జ, సెప్టెంబరు11(వార్త):** పాలకొండ-శ్రీకాకుళం ప్రధాన రహదారిలో కొల్లివలస జంక్షన్ వద్ద బుధవారం ఉదయం పదహారు టైర్ల భారీ వాహనం ఓ గుంతలో కూరుకుపోయింది. దీంతో రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు కొల్లివలస జంక్షన్‌కు చేరుకుని ఈ వాహనాన్ని పక్కకు తొలగించి వాహనాలు వెళ్లేలా చర్యలు చేపట్టారు.



### సంస్కృతీ, సంప్రదాయాలకు..

# కూటమి ప్రభుత్వం పెద్దపీట

*** రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఆనెపు**



**బూర్జ, సెప్టెంబరు11(వార్త):** సంస్కృతీ, సంప్రదాయాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆనెపు రామకృష్ణం నాయుడు తెలిపారు. బుధవారం బూర్జ వడ్డివీధి సెంటర్లో బెంతు ఒరియా యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల అనుమతుల విషయంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ విషం చిమ్మే ప్రయత్నం చేసిందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ చొక్కర పోలినాయుడు, గంగు శ్రీధర్, సూరి అనంతగిరి, కొత్తపల్లి జగదీష్, కమిటీ సభ్యులు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ముకుందపురంలో నాటుసారా నివారణకు సదస్సు



**మందస, సెప్టెంబరు 11 (వార్త):** మందస మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో గల ముకుంద పురం గ్రామంలో నాటుసారా నివారణపై అవగాహన సదస్సు జరిగినది. సోంపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్, సిబ్బందితో కలసి నాటుసారా గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు. నాటుసారా తాగటం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయో వివరించారు. గ్రామ ప్రజలు 'నాటుసారా వద్దు - ఆరోగ్యమే ముద్దు' అని అనుకున్నపుడే వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటారన్నారు. గ్రామం కూడా అభివృద్ధిలో ఉంటుందని తెలిపారు. నాటుసారాకు బానిసలుగా మారి ఇల్లు, ఒళ్ళు గుల్ల చేసుకోవద్దని హితవు పలికారు. గ్రామం లో ముఖ్యంగా యువత, మహిళా సంఘాలు నాటుసారా నియంత్రణకు సహకరించాలని కోరారు. గ్రామంలో ఎవరైనా నాటుసారా తయారీ, అమ్మకాలు, రవాణా చేపడితే 9440902358 నెంబర్‌కు సమాచారం అందివ్వాలని సీఐ జైభీమ్ కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధితుడికి నగదు సరుకులు అందజేత



**మెళియాపుట్టి, సెప్టెంబర్ 11 (వార్త):** ఇటీవల కురిసిన వర్షాలకు తన ఇంటి గోడను కోల్పోయి నిరాశ్రయుడైన అర్జున్ బిశ్వాల్ బాధిత కుటుంబానికి 2వేల నగదు, బియ్యము, నిత్యవసర సరుకుల తోపాటు కూరగాయలు తదితర వాటిని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు, పాతపట్నం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి అందించారు. మెళియాపుట్టి మండలం, జగన్నాధపురం పంచాయితీ గంగరాజపురం గ్రామానికి చెందిన అర్జున్ బిస్వాల్ ఇంటి గోడ ఇటీవల కాలములో కురిసిన వర్షాలకు సోమవారం కూలిపోయింది. విషయం తెలుసుకున్న అనపాన రాజశేఖర్ రెడ్డి బుధవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాలతో గంగరాజుపురం గ్రామానికీ వెళ్లి బాధిత కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి గోడ ఎలా పడిపోయింది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగదు, కూరగాయలు, నిత్యవసర సరుకులను వారికి అందించారు. జరిగిన నష్టానికి సంబంధించి స్థానిక శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం చేస్తారన్నారు. ఆయన వెంట మండల దేశం పార్టీ పూర్వపు అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి తోపాటుగా ఆ పార్టీ నాయకులు హనుమంతు చంద్రశేఖర్, మండల తెలుగు యువత అధ్యక్షులు బస్వ పరమేష్ రెడ్డి, సర్పంచ్ బమ్మిడి భాస్కరరావు, మాజీ సర్పంచ్ గోక మోహనరావు, బొంగర్ల ఖగేష్, మజ్జి వీరన్న, మండల తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చక్రి, వరిశ గణపతిరావు, కోట నందేష్, కంచరాన లావుడు, వట్టికూళ్ళ భువనప్రసాద్, బాలకృష్ణ, సంతోష్ దళాయి తదితరులున్నారు.

## కాంగ్రెస్ నేత శంకరరావు మృతి

**మందస, సెప్టెంబరు 11 (వార్త):**మందస పట్టణానికి చెందిన జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకరి శంకరరావు మరణించారు. మాజీ ఎంఎల్సీ మజ్జి శారదకు ముఖ్య అనుచరునిగా, శ్రీసత్యసాయి సేవాసమితి పూర్వపు కన్వీనర్ గా ఆయన ఎన్నో సేవలు అందించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ఉప్పరపేటలో ఇసుక ర్యాంపు

**నరసన్నపేట, సెప్టెంబరు11 (వార్త):** నరసన్నపేట మండలం ముసిడిగట్టు పంచాయతీ ఉప్పరపేట గ్రామం వద్ద వంశధార నది పరివాహక ప్రాంతంలో ఇసుక ర్యాంపునకు అనుమతులు ఇచ్చామని ఆర్డీవో సీహెచ్ రంగయ్య తెలిపారు. బుధవారం స్థానిక గ్రామంలో ఇసుక ర్యాంపులు పట్ల అవగాహన కల్పించేందుకు మైన్స్ అధికారులతో స్థానిక గ్రామస్థులతో సమీక్ష నిర్వహించారు. ఈ గ్రామంలో 2 వేల ఎకరాల్లో 30 హెక్టార్లలో ఇసుక ర్యాంపు తవ్వకాల నిర్వహణకు అనుమతులు ఇచ్చామని తెలిపారు.


## నేడు సారవకోట మండల సర్వసభ్య సమావేశం

**సారవకోట, సెప్టెంబరు 11 (వార్త):** సారవకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాంబాబు తెలిపారు. మండల స్థాయి అధికారులు తగిన సమాచారంతో హాజరు కావాలని అయన సూచించారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరవుతారని చెప్పారు. ఎంపీటీసీ, సర్పంచ్లు, కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలాన్నారు.

## రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మీనారాయణ ఔదార్యం

### మధ్యాహ్నభోజన కార్మికులకు రూ.10వేలు వితరణ

**మందస, సెప్టెంబరు 11 (వార్త):** మందస మండలంలోని సొండిపూడి గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్ఎం నగిరి లక్ష్మీనారాయణ ఔదార్యం చూపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రధానోపాధ్యాయుడు సుందర్సాల్మన్ చేతుల మీదుగా రూ.10వేలు అందించారు. ఈ నగదుతో గ్లోవ్స్, మాస్కులు, అప్రాన్లను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత దృష్ట్యా ఎండీఎం ఏజెన్సీ పరిశుభ్రంగా ఉండాలని కోరారు. హెచ్ఎం సాల్మన్ మాట్లాడుతూ ఏ పాఠశాలలో లేనివిధంగా సొండిపూడి పాఠశాలలో ఎండీఎం ఏజెన్సీ ఆదర్శంగా ఉండాలని కోరారు. ప్రోత్సహించిన లక్ష్మీనారాయణ మాష్టారుకు అభినందనలు తెలిపారు. ఆయన పెద్ద కుమారుడు కరుణాకర్ ఇదే పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో ఎస్.అప్పారావు, ఎస్.నారాయణరావు, టి.చంద్రశేఖరరావు, కె.వెంకటరమణ, ఆర్.చంటిబాబు, వై.తులసీదాసు, బి.జ్యోత్స్న, ఎం.ఇందిర తదితరులు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413